## Guest Lecture on

## “సామాజిక అసమానతల నిర్మూలన - కందుకూరివారి పాత్ర“

**31.01.2022**

**Organized by: Department of Telugu**






# NEWSPAPER CLIPPINGS

ఈనాడు
epaper.eenadu.net

## సమాజ చైతన్యానికి కందుకూరి రచనలు దోహదం



మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనరసమ్మ, వేదికపై శివయ్యనాయక్, చలపతిరావు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** కందుకూరి వీరేశలింగం తన రచనల ద్వారా సమాజ చైతన్యానికి దోహదం చేశారని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ లక్ష్మీనరసమ్మ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'సామాజిక అసమానతల నిర్మూలన-కందుకూరి పాత్ర' అనే అంశంపై బుధవారం నిర్వహించిన సదస్సులో లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ సమాజంలోని దారుణమైన మూఢాచారాలపై ధ్వజమెత్తిన సంఘ సంస్కర్తల్లో కందుకూరి ఒకరన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు, తెలుగు విభాగాధిపతి శివయ్యనాయక్, అధ్యాపకులు చలపతిరావు పాల్గొన్నారు.

Date : 03/02/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo : 05

ABN ఆంధ్రజ్యోతి

## కందుకూరి ఆశయసాధనకు కృషి చేయాలి

- ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ

వన్‌టౌన్, ఫిబ్రవరి 2 : సామాజిక చైతన్యానికి సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం తన కృషితో వెలుగుబాట చూపారని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యులు, డాక్టర్








మాట్లాడుతున్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ

డి.లక్ష్మీనరసమ్మ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం సామాజిక అసమానతల నిర్మూలన - కందుకూరి వారి పాత్ర అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందస్సుకు ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ నాటి సమాజంలో దారుణమైన పరిస్థితులను రూపుమాపేందుకు కందుకూరి విశేష కృషి చేశారన్నారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యానికి నిరంతరం శ్రమించారన్నారు. ప్రధానంగా మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలను దుయ్యబట్టి సమాజాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం చేశారన్నారు. మహిళోద్ధరణ కోసం నడుం బిగించిన కందుకూరి ఆశించిన సమాజం నేటికి ఆవిష్కృతం కాలేదన్నారు. దాని కోసం నేటి తరం కృషి చేయాలని సూచించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి కృషి చేసిన మహనీయుడు కందుకూరి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. తెలుగు విభాగాధిపతి శివయ్యనాయక్ సీనియర్ అధ్యాపకుడు జే.వి.చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

Date : 03/02/2022 EditionName : Krishna PageNo : 7

## సామాజిక రుగ్మతలపై కందుకూరి పోరు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సామాజిక చైతన్యానికి సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం తన రచనలతో ఉద్యమించారని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ తెలిపారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సామాజిక అసమానతల నిర్మూలన – కందుకూరి వారి పాత్ర అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ నాటి సమాజంలో దారుణమైన పరిస్థితులను రూపుమాపేందుకు కందుకూరి విశేష కృషి చేశారని చెప్పారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యానికి నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. ప్రధానంగా మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలను దుయ్యబట్టి సమాజాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం చేశారని కొనియాడారు. నాటి సమాజాన్ని ఎదిరించి మహిళల అభ్యున్నతికి, చైతన్యానికి పోరాడరన్నారు. కందుకూరి ఆశించిన సమాజం నేటికీ ఆవిష్కృతం కాలేదన్నారు. దాని కోసం నేటి తరం కృషి చేయాలని సూచించారు. ఈ సదస్సుకు అధ్యక్షత



మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనరసమ్మ

వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి కృషి చేసిన మహనీయుడు కందుకూరి అని ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. మారుతున్న పరిస్థితులు, మహిళల వేధింపులు తదితర అంశాలకు సంబంధించి నేడు కందుకూరి రచనల అవశ్యకత ఇంకా పెరిగిందన్నారు. తెలుగు విభాగాధిపతి శివయ్యనాయక్, సీనియర్ అధ్యాపకులు జేవీ చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

సాక్షి అమరావతి
Thu, 03 February 2022
https://epaper.sakshi.com/c/66009379

# నివేదిక

కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ది.31. 1.2022, నాడు అతిథి ఉపన్యాసము నిర్వహించినాము.ఈ అతిథి ఉపన్యాసమునకు ముఖ్య అతిథి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. లక్ష్మీ నరసమ్మ,, సహాయక ఆచార్యులు,తెలుగు విభాగం,ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,రాజమండ్రి.వీరు"సామాజిక అసమానతల నిర్మూలన - కందుకూరివారి పాత్ర" అను అంశం మీద వివేకానంద సెమినార్ హాల్ నందు ముఖ్య అతిథిగా ప్రసంగించారు.సామాజిక చైతన్యానికి సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం తన రచనలతో ఉద్యమించారని,నాటి సమాజంలో దారుణమైన పరిస్థితులను రూపుమాపేందుకు కందుకూరి విశేష కృషి చేశారని చెప్పారు.తన రచనల ద్వారా సామాజిక చైతన్యానికి నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు.ప్రధానంగా మూఢనమ్మకాలు, విశ్వాసాలను ఎండగట్టి సమాజాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం చేశారని,సమాజాన్ని ఎదిరించి మహిళల అభ్యున్నతికి పోరాడారన్నారు. కందుకూరి ఆశించిన సమాజం నేటికీ ఆవిష్కృతం కాలేదన్నారు. దానికోసం నేటితరం కృషి చేయాలని డాక్టర్ లక్ష్మీ నరసమ్మ గారు ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా:వి.నారాయణరావు గారు మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి కృషిచేసిన మహనీయుడు కందుకూరు అని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. మారుతున్న పరిస్థితులు మహిళావేధింపులు తదితర అంశాలకు సంబంధించి నేడు కందుకూరి రచనల ఆవశ్యకత ఇంకా పెరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ గారు డాక్టర్ వి నారాయణ రావు గారు పేర్కొన్నారు.ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.యం.వెంకటేశ్వరరావు,విభాగాధిపతి యస్.శివయ్య నాయక్, సీనియర్ అధ్యాపకులు డా.జె.వి.చలపతిరావు తదితర అధ్యాపకులు , విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.